REGD N No 45
M 3813

విడిపత్రిక ౦-౧-౦

దయచేయండి
మీకుటుంబ అవసరముల
కన్నిటికి—
అవర్ణ్య కేంద్రము
ఆనంద బ్రాండ్ డాక్
సుల్తాను బజారు
కందస్వామి మార్కెట్టువద్ద
హైదరాబాదు - దక్కన్
ప్రొప్రయిటరు
మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు

గోలకొండ పత్రిక.

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక.

ప్రతియింట నుండదగిన
గ్రంథములు
తారణ సంవత్సర ప్రచురణలు
త్వరలో వెలువడనున్నవి.
౨౮౦ పేజీల పుస్తకములు
రు. ౩-౮-౦ మాత్రమే
వైదిక ధర్మ గ్రంథమండలి
సుల్తాను బజారు కందస్వామి
మార్కెట్టువద్ద హైదరాబాదు, ద.
ప్రకాశకులు:
మం. వేంకటేశ్వరరావు

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౬ తారణ సం. మాఘ శు. ౧ (౨౯-౧-౧౯౪౫ వ.) సోమవారము ● సంచిక ౭౬

జర్మనీరాజధాని బర్లిన్ నగరమును రష్యా సమీపిస్తున్నది

జర్మనీకి పశ్చిమములో ఫ్రాన్సు సరిహద్దులో జర్మనీసైన్యాలు మాజినో డక్కన్ గోడను ఛేదించుకొని ౫౫ మైళ్ళదూరమువరకు మిత్రసైన్యాలను వెనుకకు తరుముచున్నవని వార్తలు వస్తున్నవి.

ఇప్పట్లో జర్మనీయుద్ధతంత్రములో ఒక చిత్రము కానవస్తున్నది. బెల్జియం ఫ్రాన్సు రంగములనుండి ఎదిరించే అమెరికా బ్రిటిషు సైన్యాలలో తెగించవలసి జర్మనుసైన్యాలు యుద్ధంచేస్తున్నవి. ఉత్తరములో పోలెండులో ఎదిరించే రష్యాసేనలతో యుద్ధముచేయకుండా రష్యావారు వస్తుకొనివచ్చేకొద్దీ జర్మనువారు వెనుకకు పారిపోతున్నారు. దాన్నిబట్టిచూస్తే జర్మనువారు లోబడితే రష్యావారికి లోబడరాదుకాని మిత్రమండలివారికి లోబడడం అనే నిశ్చయంతో ఉన్నట్లు కనిపిస్తుంది. ఇదొకటిచూసి పాఠకుల వినోదార్థం తెలుపుచున్నాము. ఈదృష్టిలోకూడా ఇక ముందు జర్మనీ యుద్ధగతిని పరిశీలించుచుండవచ్చును. జర్మనీపని అయిపోతున్నది. ఇక కొన్ని మాసాలలో వారిపని పూర్తి అవురుందని మిత్రమండలి మాటిమాటికి అంటున్నారు.

మొన్నటివార్తలు మరింత స్పష్టంగా జర్మనీపని అయిపోతున్నదని స్పష్టపరిచినవి. జర్మనీదేశములోనికి ఏకదాటిగా రష్యాసైన్యాలు చొచ్చుకొని పోయినవి. జర్మనీ ముఖ్యపట్టణమగు బర్లినుకు ౫౦ మైళ్ళ దూరములోనే రష్యాసైన్యాలున్నవి. అప్పుడే గట్టిపదంతులు బయలుదేరినవి. జర్మనీ రష్యావారితో సంధిచేసుకొని మీరుచెప్పినట్లల్లా వింటాముకాని దయచేసి ఇక ముందుకు రావద్దని ప్రాధేయపడిందని. కాదుకాదు: మీముఖ్యపట్నంలో మేశంవేసి మీరుదాము, అని రష్యావంతులుకొరుకుతున్నదని. అంటున్నారు. ఈలెక్కచొప్పున కొన్నిదినాలలోనే జర్మనీపనిపోతుందని స్పష్టంగా కనిపిస్తున్నది. బర్లినులో జర్మనులు ఆదరిపోయినారట. అప్పుడే రష్యాభాషకు ప్రాముఖ్యము వచ్చిందట. రష్యాభాషలో వచ్చేవారు బర్లినులోఉండే తమవారికి పత్రికల్లో వ్రాసియున్నారట. మహేంద్రతక్షకాయస్వాహా అని జర్మనువారు మూలలన్ని అంతా రష్యాసైన్యాన్ని ఎదిరేదానికి ముందుకు చేస్తున్నారట.

బర్మారంగములో అయిదింట రెండుపాళ్ళ దేశం మిత్రమండలి వశమైనది. జపానులు దయ్యాలవలె ప్రతిఘటిస్తు వున్నారుకాని దాగాదెబ్బతిని వెనుకకుపోతున్నారు. బర్మాలోనుండి చీనాకు లెడోరోడ్డు అనే దారిఉండెను. దాన్నిమరల జారీచేసి మిత్రమండలివారు చీనాకు యుద్ధసామగ్రి పంపుతున్నారు.

స్మారక సభ

౨౪-౧-౪౫ శుక్రవారము సాయంకాలము ౬గంటలకు హైదరాబాదు సుల్తాను బజారునందు శ్రీరాజ ప్రతాప గిర్జి కోఠిలో మున్నూరు కాపు సంఘమునందు శ్రీయుత యస్. వెంకటస్వామి హైకోర్టు వకీలుగారి అధిపత్యమున కీర్తిశేషులగు ఘనపురము నర్సయగారి స్మారకసభ జరుపబడెను. సభలో పాల్గొనిన వారలలో ముఖ్యులు శ్రీయుతులు అంధ్రపితా మహులైన మాడపాటి హనుమంతరావుగారు, బిదురు శేషయ్య కొన్న అగస్త, సత్యనారాయణ, రంగాచార్యులు, పండిత వీరభద్రరావు, బొజ్జం నరసింహులు. తెగ నాయకులు మున్నగువారు సికింద్రాబాదునుండియు చాలమంది వచ్చియుండిరి.

శ్రీ ఘనపురం నర్సయ్యగారి జీవిత చరిత్రను గురించి, గొల్ల్యాల వెంకటయ్యగారు మాట్లాడిరి. మరియు మాడపాటి, పెట్టుర్తి, బొజ్జం, అంజయ్యగారు తీర్మానముపై మాట్లాడినారు.

తీర్మానము

(౧) ప్రేమసాగర ముద్రాలయాధికారులును మున్నూరు కాపుకులజులును శ్రీ గనపురము నర్సయ్యగారి అకాల మరణము వలన అంధ్రసంఘమునకేగాక

మున్నూరు కాపుసంఘమునకు అపారమైన నష్టం కలిగినదని ఈ సభవారు భావించుచు శ్రీవారియాత్మకు శాంతిని ప్రసాదించునట్లు యని దైవమును ప్రార్థించుచున్నారు.

(౨) శ్రీవారి కుటుంబముమీద ఈ సభవారు తమ సానుభూతిని ప్రకటించుచు తీర్మానమును వారి కొమారులగు దేవరాజుగారి కందజేయుటకధికారము అధ్యక్షులకొసగనైనది.

గోకుడు పందులు

(౧) పుచ్చులకు పిడిరెడు
(౨) కరిబేరి మూడు వేళ్ళలోనెంత పాత్రలో నిలుచునంత పుష్పు.
(౩) నాలుగు వ్రేళ్ళతోవచ్చు వనుపు పుల్లటిదల్లపై మూడు వస్తువులు కలిపి కాలుకవలెనూరి వుండ్లకు పెట్టిన మూడురోజులలో అరిపోగలవు.

దురద గట్టి వస్తుకుదిరేనందువల్ల [illegible] కావున [illegible] మందివేపచెట్టు గంధములో రెండు [illegible] నారువలయును. [illegible] పెద్ద [illegible] రెండు [illegible] వీ త్రాగవలయును. ఇట్లు [illegible] వలయును. పథ్యము: [illegible] ..మందుకు పత్యం మాటకు సత్యం" అనులోకోక్తి అందరికి తెలిసినదే

లేవనము మరొక చిన్న చిట్కా—[illegible] మంచినూనెలో:— [illegible] ఉడికించి [illegible] పూసిన పుండ్లు మానును.

డాక్టర్ [illegible]
ఎం. వి. ఎల్. హెడ్ [illegible]

రొట్టెముక్కకై ఘోర యుద్ధం

దైహోచూడాలో ఇటీవల ఒక పిచ్చుగత్తెకు ఒక రొట్టెముక్క దొరికింది. దాన్ని అమె తింటూవుండింది. మరోపిచ్చుగత్తె దాన్ని చూచింది, దానికి వేరే తిండికి దిక్కులేనందున ఆరొట్టెముక్కమీదకొచ్చి దూకింది. ఇద్దరికీ ముష్టియుద్ధం మొదలైంది. తుదకు ఒకటి ఇంకోదాని చెవిని కొరికివేసింది. వీధిలోని వారు ఇద్దరి కలహాన్ని వారించినారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవము

హైదరాబాదు ౨౩ జనవరి

పత్తేదర్వాజ వెలుపల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వాములవారి శతసంవత్సర మహా బ్రహ్మోత్సవ సామ్రాజ్య పట్టాభిషేకము స్వస్తిశ్రీ తారణనామసంవత్సర ఫాల్గుణ శుద్ధ ౧౦ బుధవారము సాయంకాలము ౪ గంటలనుండి శ్రీవారి రథోత్సవము జరుపబడును. అట్టి సమయమున హైదరాబాదు మైసూరు నెల్లూరులనుండి వచ్చిన వేద విద్వాంసులచే మహా ఘనతవహించిన శ్రీనిజాం ప్రభువువారియు వారిప్రజల ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధికై బ్రిటిషుసామ్రాజ్య ప్రభుత్వమువారియు వారి మిత్రమండలివారియు విజయమునకై ప్రార్థనలు సలుపబడును. సువర్ణనిష్ఠగాయకులచే భజన కీర్తనలు గావింపబడును.

ఇట్లు విధేయుడు
[illegible] హైకోర్టువకీలు
ధర్మకర్త

బ్రహ్మరక్షములో [illegible] సన్మానము

నల్లగొండజిల్లా భువనగిరి తాలూకా, [illegible] పెలదామానుజు వెంకట గుండేరావుగారు [illegible] తేదీని శ్రీ మాకల సత్యనారాయణశాస్త్రిగారిని బ్రహ్మ రథము పట్టిరి. శ్రీ [illegible]గారి వేదమంత్రములతో వేద పురుషుల సభావతో [illegible] వస్త్రయుగ్మము [illegible] ౧౦ రూ. దక్షిణ సమర్పించిరి. పిమ్మట [illegible] [illegible] విస్తులముచేసి [illegible] [illegible] గావించిరి. [illegible] శ్రీయుత [illegible] (బి. ఎ., యల్. యల్. బి. హైకోర్టు తెలుగుపండితులు) [illegible] పాల్గొనిరి.

శ్రీ [illegible]గారి పూర్వులకు [illegible] కోసనీమలోని [illegible] గ్రామము ౧౦ సంవత్సరముల వేద క్రతువుల సల్పనిచ్చి [illegible] [illegible] సంపాదించిరి.

శ్రీ [illegible] [illegible] ౧౦ రూ. [illegible] సత్కారముచేసినారు,

గాంధీ—పురుషోత్తముడు

అమెరికాలో ప్రసిద్ధ మతబోధకులగు హెయిన్సు హోమ్సుగారు గాంధీగారిని గూర్చి ఇటీవలనే వ్రాసిన పెద్ద వ్యాసంలోనికొన్ని మాటల నిందుదహరింతుము.

"అర్ధనగ్నుడగు గాంధీ అంటే అర్ధనగ్నమగు హిందూస్థానమే. ఇంగ్లీషు రాజులు కలిసేవారు దర్బారీ వేషంలో కలుస్తారు. గాంధీని అవేషం వేసుకుంటే చక్రవర్తితో కలుపరాదని కొందరు చెవిలో అన్నారు. ఆయన [illegible] ఇట్లే కలుస్తాను. వేషంతో అవసరంలేదు. అని అన్నాడు గాంధీగారు అట్లే కలిసినారు. ఇది రాజదర్బారు, చరిత్రలోని అపూర్వ ఘట్టము. పంచము జార్జి చక్రవర్తియెదుట గాంధీ తలగుడ్డ లేకుండా నిబ్బరంగా నిలిచి కలిసినపుడు ఇండియాయే ఆ చక్రవర్తిని కలిసినదైనది.

... ...

హిందూస్థానీలు చక్కగా గ్రహించియే గాంధీగారిని అతని జీవిత కాలమందే మహాత్ముని (సంత్ (Saint)గా చేసినారు. అడుగడుగునకు అవతరించేవసుధ కర్మలు. చరిత్రలో పవిత్రాతి పవిత్రుడైన ఒక వ్యక్తి మనతో నివసించుచున్నారు.

... ...

బుద్ధుని నుండి టాల్‌స్టాయి వరకు ఎందరో అహింసను బోధించిరి. కాని దేశ జనులచేత దానిని ఆయుధముగా ప్రయోగింపచేసినవారొక్క గాంధీయే.

...

అతని వాక్కులు నిత్యసత్య సిద్ధాంతములు "పవిత్రవాక్కు" (Scredvd Word)మళ్ళీ వీరితో రూపమెత్తింది.

... ...

ఈ మహాత్మాగాంధీ మానవ జాతియొక్క ముక్తిదాతలలో ఒకరు.

... ...

రైతుల మొర

(౩౫ మంది సంతకములతో చేరిగుడ్డుంచి ఈ క్రింది వార్త మాకు వచ్చినది:—

లేవీ నుంచి శ్రీమంతులుగా జాడు వరకు దాయంలో అగ్రగణ్యతను వహించిన మా కలవల తాలూకా మహబూబాబాద్ మొత్తం వారినిగురించి మొర.

వీరు మాకుంచి యా౧౦కి కొన్నలు మాఫీయగునని రూ౹౹ ౨ చొప్పున అందాజ (యు ౬౦౦) రూ౹౹ ౧౨౦౦ వస్తుండు వంతల, రూపాయలు ఇమ్మని కోరిరి అందు సగం వసూల్ కాగానె వీటి నైతులకు తిరుగ వంతముల వాల్లెరము దాలూకా అధికారి వద్దపిర్యాది అయిరిమి. కాని తహసీల్‌వారు గారు గ్రామంవచ్చి విచారింతుమనిరి. ఎక్కువ పనులు వారికి యున్నందునో మా దుర్దశ వల్లనో నెల పదియేను రోజులు కావచ్చెను. ఇంతవరకు పరిష్కారము కాలేదు. కాని (యు ౧౦కి) కొంత కొన్నలు వసూల్ చెసిరి. ప్రభుత్వమువారు విచారించ చేయుదురని యాశ చేయుచున్నాము.

ప్రకటన

[illegible] రంగమ్మ [illegible] తెలియచేయుట [illegible] యగుట [illegible] మరియు [illegible] యుంగెను. ఇప్పుడు [illegible] సంపాదించి [illegible] సంపాదించుట [illegible] [illegible] [illegible] [illegible] లోగా [illegible] వాటి [illegible] పలనినది. తరువాత వాటి విషయమై [illegible] ఏ బాధ్యత యుండ జాలదు.

ఇట్లు
[illegible]పెల్లి రంగమ్మ

రెడ్డిహాస్టల్ రజతోత్సవం

౧, ౨, ౩, ఫర్వర్డి ౧౩౫౪ ఫ తేదీలలో

అధ్యక్షులు-శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి సి. బి. ఇ. గారు

పై యుత్సవాల సందర్భములో ౩ ఫర్వర్డినాటి సాయంకాల సభలో రాజా బహద్దరు వెంకట రామారెడ్డిగారి భావచిత్ర విష్కరణమును నవాబ్ మెహిదీ యార్జంగ్ బహద్దరు గారు కావించుటకు దయతో అంగీకరించి యున్నారు.

సభకు వచ్చువారు చాలామంది యుండుదురనియు రెడ్డిహాస్టలులో స్థలము చాలక పో వచ్చుననియు హాస్టలు సంఘమువారు రెడ్డిహాస్టలు మైదానములో పెద్ద షామియానాల నందువాను నిర్మింపజేయుచున్నారు. ధ్వనివర్ధకయంత్రమును (Loudspeaker) అందరికిని ఉపన్యాసాలు వినుపించునట్లుగా ఏర్పాటు చేయుచున్నారు. వర్ధాస్త్రీలకు షామియానాలో ప్రత్యేక వర్దాఏర్పాటు చేయబడుచున్నది.

రజతోత్సవ మహాసభాధ్యక్షులగు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి సి. బి. ఇ.గారు ౧ఫర్వర్డి శుక్రవారం నాడు ప్రొద్దున రైలుకు నాంపల్లిలో దిగుచున్నారు. వారు శ్రీ రాజా బహద్దరు వెంకటరామారెడ్డిగారి అతిథులుగా నుందురు.

జిల్లాలనుండి వచ్చువారు దయచేసి ౨ దినంముందుగా తమ రాకను మాకుతెలిపిన ఈ రెండు దినములో భోజనపు ఏర్పాట్లకు సౌకర్యముగా నుండును. ఏర్పాట్లన్నియు పూర్తిగా అయిపోయినవి. స్థలాభావముచే విపులమగు కార్యక్రమమిందు ప్రకటించుటకు వీలులేదు.

జిల్లాలలోని వారలకిదే తుది ప్రకటనగానుండును.

శ్రీయుత వీరరాఘవరెడ్డిగారు ౫౧౬ రూ.
" [illegible]రెడ్డిగారు [illegible] ౫౧౬ "
" దేశ్‌ముఖ్ రెడ్డిగారు ఆత్మకూరు ౫౧౬ "
" నారాయణరెడ్డిగారు చింతకుంట ౫౧౬ "
" బాలిరెడ్డిగారు దుప్పల్లి ౧౧౬ రూ.
" చిన్నారెడ్డిగారు ౧౧౬ "
" [illegible]కృష్ణారెడ్డిగారు ౧౧౬ "
" నర్సి రిమ్మారెడ్డిగారు అప్పంపల్లి ౧౧౬ "
" బుద్దూరు కృష్ణారెడ్డిగారు.... ౧౧౬ "
" రామకృష్ణారెడ్డిగారు ౧౧౬ "

ఈ క్రిందివారు దానము చేసియున్నారు.

శ్రీయుత అమరచింత లక్ష్మీరెడ్డిగారు ౩౧౬ రూ.
" చంద్రశేఖరరెడ్డిగారు... ౩౧౬ "
" రథాంగపాణిరెడ్డిగారు రాంపురం ౩౧౬ "
" రామిరెడ్డిగారు దాసరిపల్లి ౩౧౬
" బాలిరెడ్డిగారు దుద్యమూర్తి ౧౧౬ "
" దామోదరరెడ్డిగారు [illegible]పురం ౧౧౬ రూ.
" రాఘవరెడ్డిగారు నాగిరెడ్డిపల్లి ౧౧౬ "
" పద్మారెడ్డిగారు కొర్తపల్లి ౧౧౬ "
" హనుమంతరెడ్డిగారు [illegible]పల్లి ౧౧౬ "
" వెంకట రామిరెడ్డిగారు నాగిరెడ్డిపల్లి ౧౧౬

హైదరాబాదు పండితులకన్ని రెడ్డిహాస్టలు కార్యవర్గము వారున్ను రజతోత్సవాహ్వాన సంఘము వారున్ను తమ కృతజ్ఞతలను తెల్పుకొనుచున్నారు.

ఈ దాతల పట్టిక మాకు మొన్ననే అందెను. అందిన వెంటనే వీరందరికిన్ని ఆహ్వానాలంపినాము. ఆహ్వానాలు కొందరకు చేరునో లేదో ఈ పత్రిక ద్వారాకూడా వారికి ఆహ్వానాలు సమర్పించుకొంటూ ౧, ౨, ౩ ఫర్వర్డి రజతోత్సవ సభలకు దయచేయ గలరని ప్రార్థన.

ఆర్. దామోదరరెడ్డి కార్యదర్శి.

ఆత్మకూరు సంస్థానం రెడ్డి ప్రముఖుల పరాళీం

ఆత్మకూరు (అమరచింత) సంస్థానంలోని ఈక్రింద మహాశయులు రెడ్డిహాస్టలుకు విరాళములను ఇచ్చియున్నారు.

అభిప్రాయము

అలీజనాబు నాజిర్ యార్‌జంగు ఎం-ఏ. ఎల్-యల్ బి బ్యారిస్టర్-ఎట్-లా (జీఫయాబు రశంక్ [illegible] అలియా అదాలతు) గారి అభిప్రాయము.


"డాక్టరు అబ్దుల్‌గపూరు గారికి— నమస్కారములు

మీరు నాకొరకు రెండుసెట్టులు మరియు నాల్గు క్రింది దంతములు శాస్త్రీయ ప్రకారము తయారు చేసినారు. మీరు తయారుచేసిన దంతముల సెట్లు బహుదక్షతనము గాను మరియు చాల ప్రయోజనకారిగా వున్నవి.

నేనుఇంతకు పూర్వము ఒకదంతముల సెట్టులండన్‌లో తయారు చేయించి యుంటిని. కానిమీరు చేసి యిచ్చినదంతముల సెట్టు లండనులో చేయించిన దానికన్న ఎంతో బాగుగాను, చాల సుఖదాయకముగాను, ప్రకృతి దంతములలో కలిసి, చేయించిన దంతములవలె కనుపించుచున్నవి. మీకు దంతములు కట్టుటయందున్న ప్రావీణ్యత కావలసినవారికి తెలియచేయుట నాకర్తవ్యమగను మరియు కావలసినవారు మీ [illegible] చేయించుకొని సుఖము పొందుటకొరకై, ఈ యోగ్యత [illegible] వ్రాయుచున్నాను.

ఇట్లు

మీశ్రేయోభిలాషి నాజర్ యార్‌జంగ్.



గోలకొండ పత్రిక

తారణ సం. మాఘ బ ౧ సోమవారము

చెలికల సేద్యము.

మన తెలంగాణాలో ఇసుక ఎడారుం పంటి భూములను దేవుడు సృష్టించి పెట్టినాడు. వాటినే మనం దుబ్బలనీ చెలకలని అంటాము. "దుబ్బచేని పంట ఒకనాటి వంట" అని మహబూబునగరు జిల్లాలో ఒక సామెత కలదు. తెలంగాణా సేద్యానికి అయిదు గ్రహచారాలున్నవి. ౧. తరీ సేద్యము, ౨. ఖుష్కీ చెలకలు, ౩. రైతుల అజ్ఞానం, ౪. మాల్ ఖానూజా, ౫. పటవారుల దౌర్జన్యం. ఈ అయిదింటి క్రింద తెలంగాణా రైతు అనాదినుండి నలిగి నుసి అయిపోతున్నాడు. ఎట్లనగా:–

తరిసేద్యానికి పన్నులు ఏదేశములో లేనట్టి అధికమగు పన్నులున్నవి. జాగీర్ల లోనైతే భరింపరాని రెండంతలపన్నును విధిస్తున్నారు. కొన్ని కొన్ని జాగీర్లలో ఎకరాకు ౪౫ రూపాయిల పన్నును ఖూడించి గుంజు కొంటున్నారని విన్నాము. కొన్ని జాగీర్లలో ఖుష్కీపన్నులు బ్రిటిషిండియాలోని తరీపన్నులతో సమానంగా ఉన్నవంటే ఎవ్వరూ నమ్మరేమో. అట్టి జాగీర్లను అట్టి పన్నులిచ్చే గ్రామాలను మేము కోరిన వారికి చూపించగలము. ఒక "ఆంధ్ర" సంస్థానములోని ఒక గ్రామములో ఖుష్కీభూమికి ఎకరాకు ౫ నుండి ౭ రూపాయిలవరకు పన్నును ఖూడించి వసూలు చేస్తున్నారు. కాని యీ చర్చలో జాగీర్ల పేరెత్తుకొనుట అపచారమగును. ఆ శ్రీమంతుల పరిపాలనశ్రీలను గూర్చి ఇందు చర్చించుటలేదు. ఈ చర్చ యందు ఖాల్సా ఇలాకాకు సంబంధించిన దనియే యెరుగవలెను.

తరీపన్ను అధికంగా ఉన్న దనినాము. చెరువులక్రింది భూములపన్ను అధికంగానే ఉన్నది. ఇక బావులక్రింది భూములను గూర్చి ప్రభుత్వమువారు ౧౩౧౮ ఫ. కంటే పూర్వము పన్నీ మాఫేఅనిఅంటారు. కాని అవి కాలమునుండి ఈ నాటివరకు పూడిక తీయించలేదు. పడిన గోడలు కట్టించలేదు. మోట రిపేరీ చేయించలేదు. ఈ స్వత్వ మెట్టిదనగా బావులు పాతవి కాన మాఫే అని అంటాము. రిపేరు గిపేరు మాజిమ్మాకాదు. పన్నుమాత్రం డబల్ ఇచ్చితీరవలసిందే. ఈ అత్యంతఅన్యాయమును ఆంధ్రమహాసభవారు ౧౦ ఏండ్లనాడే పలుమారు ప్రభుత్వమువారితో మొరపెట్టుకొన్నారు. ఈ మధ్య ఏకేటు వాటిపై మూడింట రెండు పాళ్లు మాఫీ యిస్తున్నారు. కాని ఒకమాటే శాశ్వతంగా మాఫీ యిచ్చినాము పో! అన్న పాపాన పోలేదు. మోటక్రింది సేద్యములో రైతులకు లాభం లేదు. లాభం లేకుంటే లేకుండెనుకాని నష్టం వస్తుంది. నష్టంవస్తే ఎందుకు సేద్యం చేస్తారంటారా? చేయకుంటే పన్ను తప్పదు. నష్టంవస్తుందని యెవరంటారు? మేము నాలుగేండ్లనాడు అనేక వ్యాసాలు అంకెలతో సహా వ్రాయించి నిరూపించినాము. నాటినుండి నేటివరకు ఒక మాసపత్రికతప్ప మరెవ్వరూ ఆ లెక్కలను ఖండించలేదు. సర్వం పల్లె సాగరం పల్లె అని వాదుకు వచ్చినవారు మాకు కానరాలేదు. అయితే ఇంకొక్కమాట గమనింపవలెను. ఈ మూండేండ్లనుండి అంతగా నష్టంలేదు. కొన్ని కొన్ని లాభంకూడా వస్తుంది. ఎందుకంటే ధరలు పెరిగినవి. కొన్ని కొన్ని లాభమే అనేదెందుకంటే ధరల కంట్రోలువల్ల, లెవీవల్ల, గైర్నిస్సాబవల్ల, నానావిధ అజ్ఞానమువల్ల, పన్నాంవల్ల, రైతు నేనే [illegible] కొనుటకు నేనే [illegible] ప్రయత్నాలవల్ల

పేనడు, చందాలు, ముడుపులు, వగైరాలవల్ల, రైతులకు ఎక్కువలాభం రాలేదు. పైగా రైతుల [illegible] ఇసుము బట్టలు వగైరాల ధరలు ధాన్యం ధరలవలె ధాన్యం తైనెన్ను వగైరాలవలె తగినంత తగ్గలేదు. కూలీఖర్చులు, జీతగాండ్ల జీతాలు అపారంగా పెరిగిపోయెను. ఇత్యాద్యనంత కారణాలవల్ల రైతులు బాగుపడవలసిన కాలములో బాగుపడలేక పోయిరని చెప్పవలసి వచ్చినది.

తరీసేద్య మెట్టిదనగా దానిలోపడిన రైతు ఖుష్కీదిక్కు తిరిగి చూడలేక తరిలో బాధంపేసపోయెను. ఖుష్కీ బీడై పోయెను. ఇది పర్యవసానం, తరీ భూములే రైతుల యెడలంతా కాజేస్తవి. ఇక ఖుష్కీలంకేమి వేయవలెను. అనాదినుండి అవి కన్నెపొలాలుగానే ఉన్నవి: పైగా పెండ్లిఅయితేగాని పిచ్చి కుదరదు. పిచ్చి కుదిర్తేగాని పెండ్లికాదు అన్నట్లుగా రైతులు ఎరువులు వేస్తేనే చెలకలు పండుతవి. చెలకలు పండవని రైతులు ఎరువు వేయరు. అంతేకాక చెలకలు పనికిరానివని వాటిని చదునుచేసే ప్రయత్నం రైతు లేమిన్నీ చేయరు. చెలక చేలలోనికి పోతే పంటకంటే సమృద్ధిగా రేగుకంపలు, అలము, గడ్డి కనబడును. ఎక్కడ బట్టినా గుండ్లే ఉండును. ఇంచుమించు ప్రతిచేను వానులతో పంపులతో కూడియుండును.

ఇక మూడవది రైతుల అజ్ఞానం. రైతులకు ప్రభుత్వము వారిలవ్యవసాయ శాఖద్వారా చెలకలను బాగుగా సేద్యము చేయుటకు బోధించినట్లు కానరాదు, వ్యవసాయశాఖవారు పరిశోధనలు చేస్తున్నారు. ఒక ప్రచారకశాఖను ఇటీవల ఏర్పాటుచేసినారు. ముఖ్కీదావలో కొన్ని కరపత్రాలు వేసినారు. రైతులను సమీపించేదానికి ప్రయత్నం చేస్తున్నారు. కాని వ్యవసాయ శాఖవారు! మీ ప్రయత్నాలు చాలవే చాలవు. తాము దయపడి దయపడి మైల దూరాన నిలుచునవలె రైతులనుండి దూరంగా ఉండవద్దండి. తాము రైతులను కౌగలించు కొనవలెను. తాము గ్రామాల పైనవెళ్లి నాగలి, గుంటకలుగుపట్టి రైతుల భాషలో మాట్లాడి చూడండి. అప్పుడు రైతు మనసిచ్చి మీతో తన కష్టసుఖాలంతా చెప్పుకొంటాడు. మీరు బోధించినదంతా వింటాడు. వ్యవసాయశాఖవారూ! తెలంగాణాలో ముప్పాతికభాగం చెలికలనులోతుగా దున్నరనియు వారి నాగండ్లే చాలా పనికి రానివనియు మీరెరుగుదురా? తెలంగాణాలోని గుంటకలను చూచినారా? వాటితో పాడనం అవుతుందా? కాదు. వాటితో భూమిని గీరుదారు, గీకుదారు అని ఉన్నట్లుగా అంటున్నాము. ఇంతేమిటిన్నీ [illegible] అంటారేమో చేపు, ఆ గుంటకలను పొయ్యిలో పెట్టించి పెద్ద గుంటకలను ఏర్పాటు చేయించండి. కావలిస్తే ఇదే మంచి [illegible] యని కాస ఒక తీర్మానము చేయించి ప్రయోగించండి. [illegible] ఎప్పుడైనా [illegible] తెలంగాణాలో [illegible] [illegible] చేయరనియు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వేస్తే పండుతుందని చూపండి. పరిశోధనా [illegible] చేసినా చెప్పనవసరంలేదు. [illegible] అని వాదించేమోను. మన [illegible] వాదువాడు. అనగా [illegible] మాడునా అదు [illegible] చేసినారు అయినాక్కడి ప్రైవేట పడిపోయినది ఇదే సెంటిమెంట్ బాధకారి, తెలంగాణంలో ఎక్కడా చారగొర్రులేదని మీరెరుగుదురా? రాయలసీమలో ఉందని సహజంగాతెలుసు న్నాము. ఎందుకంటే "పాడిపంటలు" అను మద్రాసు వ్యవసాయశాఖవారి ఉద్యమమైన తెనుగు మాసపత్రికలోని నుంచిరంగారెడ్డి సంచికలో ఇట్లు వ్రాసినారు. "కాలము నేను కొన్ని విషయాలలో వెనుకబడింపంటాను. వ్యవసాయంలో మాత్రంకాదు.... పంటను బట్టి ౨, ౩, ౪, ౫, ౧౨ వరుసల్లో [illegible] సంచేసే గొర్రులు రాయలసీమ రైతులు తయారుచేసి వాడుతున్నారు." మేము అటు వరుసలవే చూచినాము. ఇందు ౧౨ వరు సలవికూడా ఉన్నవని అంటున్నారు. చూచినారా! ఎంత వృద్ధికెవచ్చినారో? ఎక్కడనైనా ఒక చెలకనైనా చదునుకట్టి రాళ్లు తీయించి చదునుచదదిరంచేసింది తాము చూచినారా? మరాట్వాడాలో తాము ఎక్కడబట్టినా చదునుగున చేలను చూచియుందురు. మరి తెలంగాణ రైతు చెందుకావి ధంగా చేయలేదు? తాము అక్కడక్కడ జాతరలలో ప్రదర్శనాలు చేస్తున్నారు. అది మంచి కార్యమే. తాము ఈవిధంగా ప్రారంభించక పూర్వము మేము పలుమారు మా పత్రికలో ఈ ప్రదర్శనాలు అవసరమని వ్రాసియే యుంటిమిని లెండి. ప్రదర్శనాలలో పాపం తాము సేద్యం పనిముట్లను ప్రదర్శిస్తున్నారు. రైతు లెవ్వరైనా వినోదంగా చూచి పోతారు. కాని తామట్టివి అవలంబించవలెనని తలపరు. అంతమాత్రం చాలదు. తాము ప్రతిగ్రామంలో ఒక ప్రదర్శన పని ముట్లసెట్టును ఒక దానిని పెట్టించి వాటిప్రకారం రైతులు చేయించుకొనునట్లు పటేలు పట్వారీలద్వారా ప్రోత్సహించవలెను. ప్రోత్సహిస్తే ఎవరు వింటా రంటారేమో? ప్రోత్సహిస్తేనే ఇప్పుడు "షేర్లు" కొంటున్నారుకదా! అయితే గ్రామ గ్రామంలో సెట్టులను పెట్టేదానికి పైకం మెక్కడిదంటారా? పోగాకుపన్ను వగైరాంమీద వచ్చే ఆదాయాన్నంతా రైతులకే వినియోగిస్తామని మన ప్రభుత్వం వారన్నారు. కాస్త విచారించండి. పైకం సమృద్ధిగా ఇచ్చివేస్తారు. రైతుల అజ్ఞానాన్ని పారదోలే దానికి వ్యవసాయశాఖయే బాధ్యతవహించునని మేము తలుస్తాము. విషయముచాలా పెరిగినందున యితరములను ముందుచర్చిస్తాము.

ఆర్మూరు సర్ దేశముఖ్గారగు శ్రీ గడ్డం వెంకట రామారెడ్డిగారి పుత్రులగు శ్రీ వెంకటశ్రీనివాస రెడ్డిగారికిని బొల్లారం కేశవరెడ్డి గారి పుత్రికయగు శ్రీమతి అరుంధతీ దేవిగారికిని హైదరాబాదు నగరములో శుభవారమున్నాత్రి వివాహము చాలా వైభవముగా జరిగి యున్నది.

దేశముఖుగారి బంధుమిత్రులు చాలామంది వచ్చిరిదే దేశముఖుగారు వరకట్నం ఇయ్యవలెనని నిర్బంధించ లేదు. మీ యిష్టం వచ్చినంత యియ్యండనిఅన్నారు ఇది ఆదర్శమగు పద్ధతి.

ఉమర్ అలీషా కవిగారి స్మృతి

వీరు పిఠాపురంవారు. తురకలైనను మంచికవి తను వ్రాసినారని ప్రతీతి. వీరు యీమధ్యకొన్నినెలలపై ఢిల్లీ శాసనసభలో సభ్యులైయుండిరి. అక్కడ అప్పుడప్పుడు శాస్త్రాల శ్లోకాలు చదివి ఉపన్యాసించేవాడు శాస్త్రాలు [illegible] అందరిని వంగయ్యేవారు. వీరు ముస్లింలీగులో సభ్యులైయుండిరి. వీరు ఒక రహస్య సుఫీ సంఘము ఏర్పాటు చేసియుండిరి, "సావర" అను ఒక [illegible] గ్రంథాన్ని తెనుగులో ముద్రించినారు. వీరితండ్రీ ఆపీ [illegible] ఏర్పాటుచేసియుండిరి. అందు ప్రవృత్తి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తెనుగువారు గుడ [illegible] [illegible] ఇచ్చియుండిరి. అంధ్ర [illegible] [illegible] కొన్నింటిని ఈ ఉమ [illegible] సాహెబుగారు [illegible] చేసియుండిరి. ఇతను చాలా నాటకాలు, పద్యాలు వ్రాసినారు. ఇతని మరి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] లేపివేసియుండెను. ఇతనిమృతికి ఆంధ్రులు మిక్కిలి విచారము తెలుపవలెను.

[ఉ. పి.]

ప్రాసు వ్యాపారశాఖ

(ప్రెస్ నోట్)

మ. మ. వ. సి.జా.ముప్రభుత్వమువారు రాష్ట్రములో బటర్ కల్తీని ప్రవేశించ ఆలోచించుచున్నారనే వదంతిలో యేమాత్రమూ నిజములేదు.

మళ్లీ ఈరానీల దోపిడీ

- రైతుల గడ్డి చలిమంటలకు స్వాహా
- ఎనుగుకొయ్యలు వంటకు స్వాహా
- కోళ్లు జఠరాగ్నికి స్వాహా
- తుట్టిలో తుటి ఈరానీలపటి

౧౨ బండ్ల పెట్టి
30 రూపాయిలు 3 గొర్రెలపన్న

మడిపల్లి గ్రామమునుంచి ౧౨ బండ్ల సామాను యుక్తముగా [౬౦] మంది ఈరానీలు తిప్పాపురం ప్రక్కన డేరాలువేసుకొని వేములవాడ చేరుకొనిరి. నేను తిప్పాపురంపోయి విచారించగా రైతులిట్లు చెప్పిరి.

నర్సురామయ్య దొడ్డిలో దూరి రెండుమూడు మోపులగడ్డి ఎత్తుకవచ్చి ప్రక్కన వేసుకొనిరి. నాల దెబ్బ చలిమంట కాచుకొనిరి. నాగుల రాజమల్లు దొడ్డిలోలోదూరి చొప్పకట్టలెత్తుకవచ్చి గుర్రాలకు వేసుకొనిరి, గడ్డం వర్పించు [illegible] మొద్దును కాలబెట్టిచలిమంట కాచుకొనిరి. రైతులందరి ఎనుగులు లాగి మంటబెట్టుకొనుచున్నారు. ఎనుగుకొయ్యలు[కంచెను పాతుకొయ్యలు] పొయ్యిలో పెట్టుకొనుచున్నారు. ఎదుకల ఎల్లుగానివి మూడుకోళ్ళు అపహరించి కోసి తినివేసిరి. తిప్పాపురం చాల చిన్నపల్లె. ఈవల్లెకు ముప్పది రూపాయిలు, మూడు గొర్రెలొతు లివ్వమంటున్నారట. ఎల్లుండలకు పోవటానికి [౧౨] బండ్లు పెట్టివి తెమ్మనుచున్నారు. వీరిని విచారించగా వీరలు సిద్దిపేట తాలూకానుంచి కామారెడ్డివైపు పోవనిశ్చయించి, అటు అనుకూలములేకున్న సిరిసిల్ల తాలూకా మీదుగా హుజూరాబాదు పోదలంచినారు. వీరల జమేదారు కరీంబేగట. వీరలు ఒకచోటదిగి చుట్టు గ్రామాలనుండి చందాలు వసూలుచేయుదురు. ఇవ్వకున్న బెదిరింతురు. ఆడవాళ్ళ దౌర్జన్యమే ఎక్కువ కలదని ప్రజలనుకొనుచున్నారు. ఇదివరకే ఒకజట్టు సిరిసిల్ల తాలూకాను కొల్లగొట్టిపోయింది. రెండవ జట్టెమిరా, దేవుడా! యని ప్రజలు బాధపడుచున్నారు. కొన్నిగ్రామాలలో కావీపుట్టు మోటలు. ఒకపూట మోటతోలకున్న పొలమంతా ఎండును. ఇది కాటీకి అతిసున్నిత సమయము. ఇపుడు బేగారిబండ్లు కట్టుమని రైతులను బాధించుట ప్రభుత్వమువారు గమనించవలసిన విషయము. ఈ దౌర్జన్య క్రియల పెండుకు గ్రామాదులలో పోలీసు నాకేదార్లు సంచారము చేయించెదరో నావర్దము కామన్నది.

ఎస్. భూపతిరెడ్డి

స్వాతంత్ర్య దినం నిషేధం

౨౬ జనవరినాడు హిందూస్థానమంతటను స్వాతంత్ర్యదినం చేయవలసియుండెను. కాని వివిధ ప్రాంతములలోని స్థానికప్రభుత్వాలు అట్టిపని లేవిన్నీ చేయరాదని శాసించెను. అనేకప్రాంతాలలో వ్యక్తిగతముగాను మిత్రులుకొందరు కలిసియు స్వాతంత్ర్యప్రమాణ స్వీకారము చేసిరి. ప్రభుత్వముతో సంఘర్షణ కూడదని గాంధీగారును ఇతర నాయకులును ఆదేశించిరి.

రాసబిహారీ బోసు స్మృతి

హిందూస్థానంవారికి జపానునుండి రేడియోద్వారా విషయాలను వినిపించుచుండిన రాసబిహారీ బోసు అనునతను గట్టిగా చనిపోయినాడట. గట్టిగా అనుట ఎందుకనగా ఈయుద్ధకాలములో ఎందరో ఎన్నోమారులు చచ్చి మళ్లీ బ్రతికినారు. పత్రికలలో ఎన్నోమారులు మన శత్రువులిచ్చునట్లు వ్రాసి మళ్లీ వారు చావలేదని అంటూవచ్చినారు. ఈ బిహారీబోసుకూడా మూడేండ్ల క్రిందట ఒకమారు చచ్చినట్లు ప్రకటించిరి. మళ్లీ యిప్పుడు చచ్చినాడని అంటున్నారు ఇతడు హిందూస్థానీ క్విస్లింగ్ అని లండన్ టైమ్సుపత్రిక లిఖించినది. క్విస్లింగ్ అనేవాడునార్వేలో ఉన్నాడు. వాడు దేశద్రోహంచేసి జర్మనీకిసహాయం చేసినాడు. అందుచేత దేశద్రోహులనందరి క్విస్లింగ్ లని ఇంగ్లీషులో తిట్టే ఆచారమైంది. బిహారీబోసు జపాని రేడియోద్వారా ఇంగ్లీషువారికి వ్యతిరేక ప్రచారం చేసినట్టివాడని ప్రతీతి, ఇతన్నిగురించి ఈ క్రింది విశేషాలు క్రిసెంట్ జర్నలులో ఇచ్చినారు.

"ఇతని చావువార్తవిని టాయిమ్స్ వంటివారు ఎట్లో యెవ్వరికీ చెప్పకుండా హైద్రాబాదు "ఇంగ్లీషు మీ జాను" కందించినారు. హర్డింజి అనేవారు ౧౯౧౨లో ఇండియా వైస్రాయిగా ఉండెను, అతనిపై శ్రీజాక్తి బాంబువేసి ఢిల్లీ పట్టాభిషేకములో ఎవరోబాంబు వేసి గాయపరచిరి. నేటివరకతను పట్టుపడలేదు. బిహారీబోసును అనుమానించి పట్టజూచిరి. అతడు తప్పించుకొని జపాను చేరుకొనెను, అక్కడజపాను వారి అనుగ్రహపాత్రుడగుటచేత అతన్ని బ్రిటిషు ప్రభుత్వానికి వారు పట్టియియ్యకపోయిరి. అతనక్కడనే నిలిచి పూర్తిగా జపానీవాడైపోయెను. జపానీ వేషభాషలను, ఆచారవ్యవహారములలో అన్నింటిని, స్వీకరించి జపానీ అయిపోయెను. ఈ యుద్ధములో స్వతంత్ర భారత ప్రభుత్వం" అను సంస్థను జపాను వారు నిలబెట్టిరి. దానికి, వీరు ముఖ్యాధిపతులు. ఒంటి పత్రిక ఇతన్ని క్విస్లింగ్ అన్నది. వానికీ ఇతనికీ సంబంధం కానరాదు. ఒకవాడు లడే నార్వే దేశపు క్విస్లింగ్ను ఇంగ్లండు ప్రభుత్వము పదవి యిచ్చి గౌరవించియుండెను. వాడు మొదటినుండి జర్మనీ మిత్రుడైయుండెను. బోసుకు జర్మనీతో సంబంధము ఈయుద్ధంవరకు లేకుండెను."

నాన్పార్టీ ఎన్నికలు

ఆంధ్రమహాసభ నాన్పార్టీనాయకులగు శ్రీ కె. వెంకట రంగారెడ్డిగారిని మరిమర్దారను తాలూకారిప్పా యీసంఘములో సంయుక్తమై ఇదివరలో ప్రకటించిన స్థలములందుగాక యీక్రింది స్థలములందును ఎన్నుకొన్నారు.

[౧] గొల్లగూడెం ఏమ్మందాబాదా
[౨] కల్లాడగ్రామము

వేములవాడ జాతర

(ఎస్. భూపతిరెడ్డి)

వేములవాడ చారిత్రాత్మక గ్రామము. గృహ సంఖ్య (౧౮౭౦) జన సంఖ్య (౬౭౧౦) ఈ గ్రామము సిరిసిల్ల తాలూకాలో పెద్దది. సిరిసిల్ల గంభీరావు పేటకంటె పెద్ద గ్రామము. ఇక్కడ ఆహార సమస్య తీవ్ర క్లిష్ట రూపము దాల్చినది.

వేములవాడ దక్షిణ కాశియను ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రము. రాజ రాజ నరేంద్రుని కాలమందు నాంపల్లి పట్టణములో ఇదొక వాడనట. నాంపల్లి గ్రామము ఇప్పటికిని వేములవాడకు రెండు మైళ్ళ దూరమున గలదు.

వేములవాడలో రాజరాజేశ్వర దేవాలయముగలదు. ప్రతి సంవత్సరము చుట్టు పదామడ నుండి లక్షకు పైగా యాత్రికులు వచ్చుచుందురు. మహా శివరాత్రి రెండురోజులు ముందునుండి ౫౦ వేల జనము యాత్రికులుగా వత్తురు. ప్రతి సంవత్సరము స్థానిక కోమట్లు పుట్ల ధాన్య వ్యాపారము చేయుచుండిరి. గత వత్సరము దొడ్ల వెంకటశేషముగారు వడ్లు ఎక్కువ ధరకు తెచ్చి కంట్రోలు ధరకు యాత్రికులకు బియ్యం సప్లయి చేసిరట. వచ్చిన నష్టము వేములవాడ వైశ్యులందరు భరించిరట. కాని ఈ వంవత్సరం ప్రకటన (౬౧) వచ్చినది. ౧౮—౪—౫౪ నాడు రెండు వందలకు పైగా వేములవాడ హిందూ ముస్లిం లందరు కలసి తహశీల్దారు సముఖమున విజ్ఞాపన పెట్టుకొనిరి. ఇచ్చట పండిన వరి ధాన్యమంత సిరిసిల్ల గోదాం చేరినది. జొన్నలు, మొక్కజొన్నలు కూడ అంతే.

నాంపల్లినుంచి వేములవాడ త్రోవ చాల అధ్వాన్నముగ నున్నది. ఒక చోటనైతే అతి ప్రమాదకరముగా నున్నది. శివరాత్రి చీకటిలో రైతులకు ప్రాణనష్ట హేతువగు బుడు గౌరటి గలదు. అది చపుట బుడుగు అందులో పడిన జంతువు బయటరాదు. దాని మీద చాలా ఇరుకైన రెండు రాతి కచీలు వేసియున్నవి. బండియొక్క రెండు చక్రాలుపోవునట్లు సరిగా గలదు. ఒక అంగుళము అటు ఇటు ఐమైనా గోవిందా! గోవిందా! యని గుండములో దుమికినట్లు అగును. నాంపల్లి గ్రామము దాటి వేములవాడకు వచ్చుచుండగా మంటపట్టదాటి దావలముగను. అది ఇరుకైనదే. ఎట్టి వంతలు బుడుగులు గలవు. ఈ త్రోవ బాగు చేయవలెను.

వేములవాడ గ్రామ పారిశుద్ధ్యము చాల అధ్వాన్నముగ నున్నది. గ్రామములోని త్రోవ వంతలు మిట్టలు బొందలు, ముళ్ళసీట్లు. చెత్త, చివరకు మలమూత్రాదులతో నిండి యుండును. కలరా రావచ్చును. గత వత్సరమునుంచి జాగీరు అధికారాలన్నీ ఖాల్సావారు తీసుకున్నారుగదా? ఈ జాతరవల్ల అత్యున్నత ఆదాయము గలదు. ఈ సంవత్సరము గ్రామము పరిశుద్ధ పరచి, ఆహార ధాన్యాదులు యాత్రికులకు సప్లయి చేయ గలుగునట్లు తాలూకాకు ఆజ్ఞ ఇవ్వండి. లేదా లసమేయగలదు. ఈ విషయము పత్రికా ముఖమున ప్రజలకు తెలుప గలందులకు ప్రభుత్వము వారిని కోరుచున్నాను. ప్రజలు అతి భక్తితో ఒక్క ప్రొద్దువుండి జాగరణ చేయుచు వస్తురు. గత సంవత్సర మాదిరి ఒయ్యాము బోరు దునసవచ్చెదరు. బియ్యం సప్లయి చేయగలుగుదురా? లేక ప్రజలనే తెచ్చుకొమ్మందురా? అగిబిహ వాండ్లకు మామూళ్ళకు కరువులేదు. ఫిరాకా (౬౧) వల్ల మరీ బాధను కలుగుచున్నది వారికి.

బ్రహ్మాండము

జి. రామచంద్రరావుగారు

గెలాక్సీ ఆకృతి

పుట్టుట యొల్లను గిట్టుటకొరకే!

"పుట్టుట యొల్లను గిట్టుట కొరకే పుణ్యమేమిరా ఓరన్నా'
అని పాడినాడు కోట గజేంద్రకవి.
ఒక పాశ్చాత్యుని దృష్టిలో మానవ జీవితం ఎట్లుందో అతడీ విధంగా వర్ణించినాడు.
వరుడీ లోకంలోకి తన అనుమతి లేకుండావస్తాడు.
తన యిష్టంలేకుండా ఈ లోకాన్ని వదుల్తాడు.
బ్రతికినన్ని దినాలైనా సుఖంగా ఉండడు.
తోడి నరలోకం నానా అవస్థలు పెట్టుతుంది,
బాల్యదశలో గంధర్వుని వంటివాడని అంటారు,
కాస్త పెరిగితే దయ్యం అని అంటారు.
స్త్రీలా పర్చీసులో నడిచే మూర్ఖుడని అంటారు,
పెండ్లాం పిల్లలుంటే దద్దమ్మ అని అంటారు.
బ్రహ్మచారి అయితే శత మర్కటం అని అంటారు.
ఎక్కడా పోకుండాటంట్లే లోభి అని అంటారు.
తెలివి కలవాడు అయితేమంచినిముంచే వాడంటారు.
నిత్యం దేవాలయానికి పోతే వేషధారి అంటారు.
పోకపోతే నాస్తికుడంటారు,
దానం చేస్తే అదంతాడ ఆడంబరంఅంటారు
చేయక పోతే సియుడని, లోభి అనిఅంటారు
వపంచంలోకి వచ్చినాడు
అందరూముద్దు పెట్టుకుంటారు,
పోయ్యేనాడు అందరూ తన్నేదానికి తూలుతారు
చిన్న వయసులో చస్తె–అయ్యోపాపం చాలా
గొప్పవాడయ్యె సూచనలుండె నంటారు
చాలా ముసలి బ్రతికితే వీలునామా యెట్లా
వ్రాసినాడో ముసలి ముండాకొడుకని అంటారు

ఆపస్తంబీయాది సంస్కార ప్రచారక పరిషత్తు

ప్రాథమిక పరీక్ష పాఠ్యగ్రంథములు.
అ (౧)చొప్పన భట్టీయము లేక సూత్రపద్ధతిగా గర్భాదానాది వివాహాన్తము.
(౨)కపర్దికారికా వృత్తి అర్థసహితము.
(౩)పుణ్యాహాది మంటపస్థాపనాంతము
మంత్రభాగము
ఆ (౧)నమకచ మకములు
(౨)పంచ సూక్తములు. పురుష నారాయణ. లక్ష్మీ మూ, మన్యుసూక్తములు
(౩) దశ శాంతులు
(౪) గ్రహ యజ్ఞము.
సంస్కృతము
ఇ (౧) సంస్కృత బాలాపాఠినీ కాశీ కృష్ణమాచార్య కృతము ప్రథమద్వితీయభాగములుగాని
(౨)లఘుమంజరి సమాసాన్తముగాని
(౩)రామాయణసంగ్రహముగాని
యీ మూటిలో నొకటి మాత్రము
జ్యోతిషము
ఈ— కాలామృతము మూడు బిందువులు
పై పరీక్షలోనుపవిష్టులుగాదలంచిన వారిలో (౧౮) పదునెన్మిది సంవత్సరముల వయస్సునకు మించని వారికి ప్రథమ ద్వితీయ శ్రేణిలో నుత్తీర్ణులైన పారితోషిక మాన్యతా పత్రములొసంగబడును.
అంతకు మించిన వయసు వారికి మాన్యతా పత్రముల మాత్రమే ఇవ్వబడును.

హిమకుంతల నృసింహశాస్త్రి
పీలుఖానా బ్రాహ్మణవాడి
హైద్రాబాదు దక్షిణ

"జీ…" తక్కావు
(ఆహారధాన్య పట్టీకలు)

"ఊరుమీద ఊరుపడ్డా కరణం మీద కామునే పడతై" అని ఒకసామెతవుంది. ఇతరగ్రామాల్లో యెలా వున్నా మాగ్రామములో మాత్రం పై సామెత సరిగ్గా ఋజువు అవుతూ ఉంది.

(౧)ప్రభుత్వముతారు నియమించిన పై పట్టీకల వల్ల పల్లెటూళ్ళ జనానికి కొంత ధాన్యం దొరుకు చున్నదని చెప్పొచ్చు. యిక్కడనైనా కొంతమేరే!!!

(౨)నెలసరి పట్టీదలంపు వారికి పట్వారీగారు తప్ప (౧)టికి యెంత ఏసుకున్నా అంటవాడ లేడు. నెలకు రెండణాలు సొలుకు ౧-౮-౦ మాసాయ యెనిమిదణాలు మాత్రమే కాని,

(౩) వార పట్టీదలవారికి మాత్రం వారానికి రేడ చొప్పున సంవత్సరానికి రూ. ౬-౮-౦ అన మాపాయల యెనిమిదణాలు పట్వారీగారికి కట్నం చెల్లించక తప్పలంలేదు.

(౪)మాగ్రామంలో వున్న (౧౦)వార పట్టీలకు రూ. ౬-౮-౦ (౨)నెల పట్టీలకు రూ. ౧-౨ మొత్తం సంవత్సరానికి రూ. ౬౬ యిందులో యవార్థముగా అయ్యే పోస్టు ఖర్చు రూ. ౧-౨ మాత్రమే మిగతా రూ. ౬౫ అప్పనై ఆయుడు పట్వారీగారికి "కరిటీకం"

(౫) ఈ రీతుగా వ్రాస్తె వారికి నష్టం వీరికి నష్టం, ఉభయులకూ నష్టం లేకుండా ఆ వారికి కాదని పరిష్కరించవలసిన మనవి.

ఓ. ఎస్. నాయక్.
కొల్హూరు.
(వయా వరంగల్)






Golkonda Patrika

Vol 19 No 72 | *Published on every Monday and Thursday, Hyderabad - Dn* | 29 - 9 - 45

బుర్రకథ
బూటక నాటకము

నాగేశ్వరరావు పార్టీ వారలు బుర్రకథ చెప్పుటను గూర్చి నిపుణులని విని గత ఆది, సోమవారాలలో సికింద్రాబాద మహబూబ్ కాలేజీనందు జరిగిన సారస్వత సభలకు వెళ్ళుట తప్పదాయెను. విన్నదానికన్న వారిలో కన్నపై వ్యామోహము హెచ్చు.

త్రిమూర్తులను తలపిస్తారు. కథకులు నుదుట అడ్డబొట్లు బడిన తెల్లని రేఖలు. దొమడుదిలో ఎంతలమనుబొట్టు తలపై పాగ. మోకాళ్ళవరకు జీరాడు పుత్తరీయము చేత రాంబుర్ర మొదలగు వాయిద్యము లతో వారివేషధారణ విశిష్టంగాయుండెను. కథకులా రది కన్నసాంపు ప్రజ్ఞావంతులు. ఒకరు సాక్షి మాత్ర సుందరులు. తానే తందానా మొదలగు పల్లవు లంటూ వుంటారు. వేరొకరు ప్రధాన కథకుడు నవనీత మృదుల ముఖకాంతిలో కిన్నరీ స్వనములో ముద్దుగులుకు పాటలలో రసిసాగిస్తూ ముగ్ధుల జేస్తారు వినెడి వారలను. మూడవవారు రుద్ర స్వరూపు లనవచ్చును. ఆ వేషముతోపాటు హాస్యరసము మిక్కుటంగా మిళితమై వుంటుంది. వీరి పక్కలో వీరినే నాగేశ్వరరావుగారందురు. గొరెదాటలో డోలు కొట్టువాని ప్రజ్ఞాన్విత నినాదములు గొరదీని పిరము పైనడిపించునట్లు వీరి ప్రసంగములు బుర్రకథకు ప్రాణప్రదము. కథ నడుస్తువుండగ అడుగడుగున సందర్భాను సారంగ మహా చాతుర్యముతో ఆర్థిక సామాజిక, రాజకీయ దురాచారాలకు సంబంధించిన వేయి విషయములు వీరి విమర్శనా విద్యుద్దీప్తికి గురి యగును.

వీరు చెప్పిన కష్టజీవి కథ పరకు జెదించల కరగించి హృదయపరివర్తనచేయ గలట్టిది. కథచెప్పు పక్కి మిగుల ఆకర్షణీయమైనది. వినువారల నొక వ్వుడు అవేశ పూరితుల గావించి అన్నట్లు లకించ గల శక్తి గలదిగా సుండును. వేరొకప్పుడు లలోచ నాని మగ్నుల చేయును. ప్రభుత్వ యంత్రిగమనలో పాల లేవనెత్తి జమీందారి మున్నగు పెత్తనదార్ల దుండగముల దూడునపుడు, వీరి విమర్శనా సునిశిత కత్తి పట్టుకొని కరకర నరికినట్లుండును, వార్తా పత్రికాదులపై విమర్శన నాగాపార్టీ మున్నగువారల గోత్రకథనము వినువారల గిలిగింత పెట్టును. జపానుల దాటి కథనము మనలో తుపాను లేపును.

ఇంతవరకు చెప్పునదేమన కథావస్తువు కళ్యాణ దాయకమైనది. చెప్పు పక్కి మెప్పిదమై అపూర్వమై అవను రసదాయమైనది. కథకులు మంచి రసి న్వితులు కాని వారలు అగ్నివంటి కళలో ఆటగాలా కొనుచున్నట్లున్నది. కాల్చెదరో! కాల్చబడియుందురో! కాక, వారి ఎకావహ్నిలో దవళ ప్రేమాన్నముబవం డి వడ్డించెదరో! నిలకడమీద తెలియునుగదా నిజము? ప్రస్తుతము మాత్రము వారు తమ కళను కమ్యూ నిజ ప్రచారమునకై ఉపయోగించుచున్నట్లు ధ్వనించింది వారి ధోరణి.

ప్రధాన కథకులు తాము ఒలిమిపిహాడ ఇంగ్లీషు పదములు కాల్రక్రమేణ ప్రయుక్తమునపోయి అర్థాం ధ్రపదముల జడగలవను పరిణామరత్వ వాదన ద్వారా తమ్మువాముసమర్థించుకోగా, నాగేశ్వరరావు గారు అంతకాంపూగుట కాదు గావున చేసను రాక పట్లు రాక సవరింపబడునని చెప్పెను. జవగాను తాయాకా గ్రామాదులలో జరుగులంజుల పురస్కరించుకొని జమీందారి మొదలగు పెత్తనదార్లను హృదయములుండవనియు. కాని హృదయ పరివర్తన ప్రయత్నము వృథా ప్రయాసమనియు, వారలనందురు చేపల రాకిపట్లు రాండవే మండపియు ప్రవాహమునకెదురుపడిన ఓంతచెట్టు కూకటి వేళ్ళతో కూలిపోవుననియు సూచించిరి.

ఏవాంరమున కాపింపబడిన ఉపన్యాసములో జసిగాను తాలూకాలోని రాంవరం గ్రామమును ప్రత్యేకంగా పేర్కొని అక్కడి పెత్తనదార్ల దౌర్జన్యమును వర్ణించిరి. ఆంధ్రమహాసభ కార్యకర్తలు రాంవరం మొండ్రాయి ప్రాంతములలో చేయు అంతర్గత, తత్ఫలితములు అవనా వ్యవసాయపు పనిపాటలలో లభించుచుండు కలుగుట. ఘాస్పాత్రుల ధూము ఒక ఏడుల్లాల్లు చట్టవిరుద్ధంగి లక్ష్మింపి ప్రయత్నించుట. రత్నరితంగా టల్యా, మొదలగు మొకద్దమాలలో దైములు కార్యమేదు కావ్యంకర్తలు చాలా అగుట తెలిసిన విషయమే.

ఇట్టి సందర్భములలో వీరి ధోరణి ఈ లందోళనను సమర్థించు విప్లవతత్త్వ మతపారముగా కాన్పించును. దీనివలన వర్గ సహకారములు పతించి,సంఘకాంతి నమసి అధికాహారోత్పత్తికి ఆటంకమేర్పడిగి ఆంధ్రమహాసభవారు ప్రతిష్ఠకు కళంకము వాటిల్లి ఆంధ్రమహాసభలో ఆంధ్రుల పరిష్వదాయకమగు మేలావడకాక గింపగున్నగా మొత్తము రాష్ట్రానకు హాని కలుగునేమోయని అభిప్రాయ పడవలసి వచ్చున్నది.

వారి ఉదాత్తమైన కథావస్తువును, అవాంఛనీయమైన అనర్థ ప్రచారమునకుపయోగించు కొనుచున్నట్లు పై సందర్భములలో అనుమానింప వలసివస్తుందని, వారు తమ లోపాలోపములను తెలుపుటకు సభలోనే బహిరంగముగ చెంపిచ్చినందులకుగాను, చెప్ప సాహసిస్తున్నాను. యెక్కడి రష్యా కమ్యూనిజ విఫల విప్లవ తత్వ ప్రచారమునో గావించుచు తమ బుర్రకథను బూటకముగా మార్చక వీరు తమ కళను, మహాత్మ ఋషితుల్యులగు గాంధీ బాపు తత్వ ప్రచారముద్వారా గ్రామోద్ధరణకే వినియోగపరచిన క్షేమకరమేమో. అయినా వీరు నాగాపార్టీ జాతీయపార్టీ కమ్యూనిజం గాంధీజం మొదలగు వాటి గోత్రాలు తెలిసినవారుగదా!

రామేశ్వరరావు.
బి. ఎ.ఎల్ ఎల్ బి.

శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి వర్ధంతి

సికింద్రాబాదు, ౨౩-౯-౪౫.

సికింద్రాబాదులో అనగా ౨౧, ౨౨, ౨౩ తేదీలలో జరుగుచున్న ఆంధ్రసారస్వత మహాసభావరణయందు స్థానిక సారస్వత సంస్థలగు ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘము హైద్రాబాదు, సికింద్రాబాదుశాఖ, నిజాంరాష్ట్రాంధ్ర సాహిత్య పరిషత్తు సికింద్రాబాదు శాఖ, ఆంధ్రవిజ్ఞాన సమితి,హైద్రాబాదుఆంధ్రసాహిత్యపరిషత్తు,సికింద్రాబాదుఆంధ్రసారస్వతమహాసభ,ఆ సాధనసమితి పక్షమున ఆచార్య శ్రీ కురుగంటి సీతారామయ్యగారి అధ్యక్షతన ౨౩-౯-౪౫సాయంత్రం మహోపాధ్యాయ, కళాప్రపూర్ణ కీ॥ శే॥ గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారి వర్ధంతిఉత్సవము దిగ్విజయముగా జరిగింది.

"మీజాన్" తెలుగు దినపత్రిక సహాయ సంపాదకులు, స్థానిక అభ్యుదయ రచయితల సంఘాధ్యక్షులునగు శ్రీ ఆదవిబాపిరాజుగారు దిగువ విధముగా ఉపన్యసించిరి.

౧౯౦౩ లో నేను, రాజమండ్రి ఆంధ్రకాలేజిలో హైస్కూలు క్లాసులు చదివేటప్పుడు వెల్లి లక్ష్మీనరసింహంగారి గ్రీకుకథలు కోర్సుగ్రంథంగా పెట్టారు. అందులో భాష వ్యవహారికం. ఇది మాకు కొత్తగా ఉండి, పిలిచంద్రికవంటి పుస్తకాలలో "అనవుడు అమందానందకలిత హృదయారవిందుడై" లాంటి శైలిలో వచనంరాసేవారు. కూనప్పలి కథలు, మొదలైన కొన్నిటిలోనే వ్యవహారభాష ఉండేది. మా తెలుగు ఉపాధ్యాయుడు అక్కిరాజు ఉమాకాంతంగారు పమ్మల్ని గ్రాంథికంలోనే మాట్లాడమనేవారు. ఈవింతమార్పుకు ఆశ్చర్యపడి విద్యార్థులంతా మా హెడ్మాష్టరుగారిని అడిగితే వ్యవహారికంలో రాస్తే అందరికి అర్థమౌతుందని. విజ్ఞానవ్యాప్తికిదే సాధనమని ప్రభుత్వంవారిని కొందరు పండితులు ఒప్పించారని తెలిసింది. అప్పుడే మొదటిసారి శ్రీ రామమూర్తి పంతులుగారి, వారి సహచరుడు గురజాడ అప్పారావు, శ్రీనివాస అయ్యంగార్ల విషయంకూడా విన్నాను.

తర్వాత గ్రాంథికవాదులుప్రభుత్వానికి మహజర్లు పెట్టిగ్రాంథం ఇచ్చి ఈపద్ధతి మార్పించారు. తిరిగి గ్రాంథికంలో పాఠ్యగ్రంథాలు నిర్ణయించారు,తర్వాత రాజమండ్రిలో శ్రీ గిడుగువారి వాదన జాగ్రత్తగా విన్నాను. నాకేం అర్థంకాలేదు. కాలేజి ప్రిన్సిపాల్ కూర్దేగారు యీవాదన సమంజసంగా ఉందన్నారు. ఈవాదనకు వ్యతిరేకంగా వాసుదాసుగారి రచనలను చదివాను. అప్పట్లో నాకు గ్రాంథిక వాదమే నచ్చింది. నాచనలు- నారాయణరావు, హిమబిందు ఆరోజులవే. ౧౯౩౭ లో నేను గిడుగువారిని స్వయంగా కలిశాను. నా రచనలందు తప్పులు చూపారు. నా చివరి ప్రశ్నలకు వారిచ్చిన సమాధానాలు "మార్పు" సందేశం నాకు నచ్చినవి, తెలుగు జీవనం వ్యవహారికభాషలోనే ఉంది. జీవద్భాష వ్యవహారికంలోనే ఉంది.

యుగానికొక్క పురుషుడు పుట్టుతూ కొత్త వాదం సృష్టిస్తాడు. దానికి అందాలు, వన్నెలు యింకొకరు అమరుస్తారు. అదేవిధంగా గిడుగు వారు సంస్థాపకర్త, అప్పారావుగారువ్యాఖ్యాత. గిడుగు వారి ధోరణి కొమ్ములు తిరిగిన పండితులను గజగజలాడించింది. పండితుల తప్పులను చూపి, అందమైన, ఇది, యని చూపారు. రూపంలేని నవరల భాషకు లిపి, వ్యాకరణం రచించి ప్రభుత్వాదరణ పొందారు. వ్యాకరణం మ్యూజియంగా ఉండ కూడదు. మనుష్యులతో పాటు భాషకూడా మార్పు, అభివృద్ధి పొందాలె. నాటి తెలుగులోని కర్కశత్వం తొలగించి మధుర భాషను మనకు చూపించినవారు గనుకానమడు శ్రీగిడుగువారు. అని తమ ఉపన్యాసాన్ని ముగించారు.

తర్వాత సుప్రసిద్ధ వక్తలును, గొప్పవరిశోధకులేగాక శ్రీ గిడుగువారి అల్లుడునగు శ్రీ తాన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు మాట్లాడుతూ. గిడుగు రామమూర్తి పంతులుగారు భారతదేశమందే గాక ప్రపంచ విద్వాంసులలోను స్థానం సంపాదించారని క్రమశిక్షణ, ఉపాసనా దీక్షవల్లనే వారు మహాపురుషులైనారని, వారి జీవితకాలములో సేవారివాద నకుబలం చేకూరిందన్నారు.

నిజాంరాష్ట్ర ఆంధ్రసారస్వత పరిషత్తు కార్యదర్శి, స్థానిక అభ్యుదయ రచయితల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బిరుదు వేంకటశేషయ్యగారు తమ సంభాషణలో, గిడుగువారు తెలుగు మడికారానికున్న సంకెళ్ళను వదలించి తెలుగు భాషకు మహోపకారము చేశారని తెల్పారు.

ఆంధ్ర ప్రతాపరుద్ర యశోభూషణము

కర్త. వ్యాకరణశిరోమణి శ్రీమాన్ చలమచర్ల రంగాచార్యులుగారు. ఇంచుమించు ౩౦౦ పుటలు. ప్రకాశకులు విజ్ఞానవర్ధని పరిషత్తువారు. వెల ౩ రూపాయీలు. ప్రాప్తిస్థానము. శ్రీ చ. రంగాచార్యులుగారు ౧౮, రామవిలాస్, ఈసామియాబజారు, హైద్రాబాదు [ద]

ఇది విద్యానాథుని జగత్ప్రసిద్ధమైన ప్రతాపరుద్రీయమునకు అనువాదము, దీనికి ౫౫ పుటల పీఠికను విమర్శశిఖామణులును ప్రాచీప్రతీచీ పాండిత్య మహితులును, అగు శ్రీ ఈయుణ్ణి వీరరాఘవాచార్యులుగారు వ్రాసినారు. అట్టివారే, అనువాదకుల కవితారీతి. శాస్త్రీయ విషయ విశదీకరణము,"వివిధ సాహిత్య సిద్ధాంత నిరూపణము,ఉత్కృష్టమైనదని మెచ్చుకొన్నారనిన ఈ గ్రంథ గౌరవమెట్టిదో తెలియగలదు.

ఇది హైద్రాబాదు నగరములో విజ్ఞానవర్ధినీ పరిషత్తువారి ప్రచురణము. దీనికి ధర్మార్థదర్శిగారు పరిచయ వాక్యాలు వ్రాసినారు.

ఈ గ్రంథమునకు అయిన వ్యయము ౧౨౦౦ రూపాయిలను వనపర్తి సంస్థానాధీశ్వరులగు శ్రీమంతు రాజారామదేవరావు బహద్దరుగారు అనుగ్రహించి తమ ఆంధ్రభాషా పోషణమును వ్యక్తపరచినారు.

ఈగ్రంథమునందలి విషయముతోపాటు ముద్రణము, ఆకృతి, అచ్చు, కాగితములు, బైండు, అన్నియు సుందరముగా ఉండుట యెన్నదగినది.

ఈ గ్రంథానువాదములో శ్రీ రంగాచార్యులుగారు ఒక చక్కని మార్గము నవలంబించినారు. మూల, వచనమునకు తెనుగులో వచనము, మూల శ్లోకాలకు తెనుగులో పద్యాలు వ్రాసినారు. విద్యానాథుని శ్లోకాలలో కొన్ని జటిలమైన వంటివి, కొన్ని బంధకవిత్వములోనివి. అట్టివాటిని తెనుగుతో శ్రావ్యముగా చిత్రముగా మూలానుగుణ్యముగా ఆచార్యులుగారు వ్రాసినారు. అది వారి పాండిత్య పటిష్ఠతను వెల్లడించుచున్నది. కొందరు సంస్కృత సాహిత్య శాస్త్రులను తెనుగు చేసినారు. కాని శ్లోకాలను అట్లే ఉదహరించి వాటికి టీక వ్రాసిపెట్టినారు. కొందరు వచనములో వ్రాసినారు. అటుగాక ఆచార్యులవారు తమ సామర్థ్య ప్రాగల్భ్యములను బాగా ప్రకటించినారు. అంతటితో అగక మరికొంత శ్రమకోర్చినారు. విద్యానాథుని హృదయము అనువాదమాత్రముచేత వెల్లడికాదని తలచినచోట వివరించి వ్యాఖ్యానించినారు. పుటల అడుగున అందందు విశేషములను కూడ వెల్లడించినారు. సాహిత్య శాస్త్రులకు పీఠిక లెందరో వ్రాసినారు. కాని శ్రీ ఈయుణ్ణివారి పద్ధతి అపూర్వమైనది. అందు తమ బహుభాషా ప్రజ్ఞను వెల్లడించినారు. ఇట్టి అలంకారాలతో ఈ అలంకార శాస్త్రము తెనుగులోనికి వచ్చినది.

ఈ కాలములో శాస్త్ర గ్రంథములను చదివేవారే యరుదు. అందులో విద్యానాథుని కృతి కఠినమైనట్టిది. దానిని చక్కగా సులభముగా గ్రహించగలుగునట్లుగా శ్రీ ఆచార్యులుగారు రచించినందులకు వారికి ధన్యవాదము అర్పించుచున్నాము.

ఈకృతిలో నాయక, కావ్య, నాటక, రస, దోష, గుణ, శబ్దాలంకార, అర్థాలంకార, మిశ్రాలంకార ప్రకరణములు కలవు. ఈపట్టికను చూచినచో సాహిత్యశాస్త్రమున నెట్టిదియో స్పష్టమగును.

నేటివరకు ఈ యుత్కృష్టకృతిని ఎవ్వరును తెనుగులోనికి పరివర్తనము చేసియుండలేదు. ఆ భాగ్యము శ్రీ రంగాచార్యులవారి దక్కినది. పోషక గౌరవము శ్రీ రాజారామదేవరావు బహద్దరు గారికిని, ప్రకాశకత్వమనక విజ్ఞానవర్ధినీ పరిషత్తునకు లభించినది

ఈ తెనుగుసేత సర్వవిధాలా ఉత్తమముగాను ప్రశంసాపాత్రముగాను, ఉన్నది. శ్రీ రంగాచార్యుల గారిని మేము అభినందించుచున్నాము. ఈ గ్రంథముయొక్క ప్రతులు చాలా కొద్దివిగా ముద్రించుట చేత వెంటనే ప్రతి గ్రంథాలయము తెప్పించుకొనవలెను. ఆంధ్రభాషాభిరుచి కలవారందరు దీనిని చదివి లాభము పొందగలరు.

"తెలంగాణ పత్రిక" సహాయ సంపాదకులు శ్రీ ధన్కూర సూర్యనారాయణమూర్తి మాట్లాడుచు రామమూర్తి పంతులుగారి చేసినసేవను విపులీకరించారు. విశాలమైన జాతీయ దృష్టిలో చరిత్రను సేకరించారన్నారు. మన ఉపన్యాసాన్ని ముగిస్తూ స్వరాజ్యం కావాలంటున్నాం, ప్రజా స్వామిక పరిపాలన కోరుతున్నాం, ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం చిక్కు పడుతున్నాం, ఇటువంటి పరిస్థితులలో మన ... సామాన్య జనులకు ఏభాష ద్వారా జ్ఞానం కలుగజేయవలసి యుంటాదో ఏభాషలో గ్రంథ రచన సాగించవలసి యుంటాదో ఆలోచించండి, అను రామమూర్తి పంతులుగారి పట్టి చిన్న వయసు సదిమంత. జ్ఞాపకము చేశాడు.

అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి శ్రీ వట్టికోట ఆళ్వారు స్వామిగారి కృతజ్ఞతా వందనముతో సభావేశము ముగిసినది.

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Press, Editor, S. Pratahpa Reddy, B. A. B. L.